

ఉష్ణోగ్రత: గరిష్ఠం 37.0 కనిష్ఠం 19.2

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:34 (బుధవారం సాయంత్రం)
సహర్: 4:53 (గురువారం ఉదయం)

చామగడ్డ, మొరంగడ్డ పంటలకు అనుకూలం

జిల్లా ఉద్యానశాఖ అధికారి వైజయంతి కల్యాణ్



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): చామగడ్డ, మొరంగడ్డ పంటల సాగుకు వికారాబాద్ ప్రాంతం అనుకూలమని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వైజయంతి కల్యాణ్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామంలో రాష్ట్ర ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎస్సీ మహిళా రైతులకు అవగాహన సదస్సు, దుంప విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత డాక్టర్ సురేశ్ మాట్లాడుతూ చేమగడ్డ, మొరంగడ్డ పంటల యాజమాన్య పద్ధతులు, పోషక విలువలు, మార్కెట్ అవకాశాలపై వారికి వివరించారు. సదస్సులో రైతులు తమ అనుభవాలు పంచుకొని విత్తనాలు, మొరంగడ్డ కటింగ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు స్థానిక రైతులు పాల్గొన్నారు.

వరిలో జింకు లోపం

- రంగు మారుతున్న పంట
- వాతావరణ పరిస్థితులే కారణం
- నివారణ చర్యలు చేపట్టాలి
- వ్యవసాయ అధికారుల సూచన

8



మొదటి బహుమతి లక్కీ డ్రా కూపన్‌ను తీస్తున్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ



డ్రా అనంతరం రెండో బహుమతి పొందిన కూపన్‌ను చూపుతున్న జేపీసీ హ్యుందాయ్ సీఈఓ కళ్యాణ్‌సింగ్ చిత్రంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రా

విజేతల ఎంపిక

హైదరాబాద్ యూనిట్‌లో డ్రా ● విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పిన అతిథులు

● ప్రథమ బహుమతిగా బైక్ గెలుపొందిన వేణుకృష్ణ



తృతీయ బహుమతికి ఎంపికైన కూపన్‌ను చూపుతున్న చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్

హైదరాబాద్ సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవ పురస్కారంలో భాగంగా హైదరాబాద్ యూనిట్‌లో కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు, సర్క్యులేషన్ సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రథమ విజేతను సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, ద్వితీయ విజేతను జేపీసీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ రాగూర్, తృతీయ విజేతను చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్ డ్రా తీసి ఎంపిక చేశారు. విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ విజేతకు మోటార్ బైక్, ద్వితీయ విజేతకు 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, తృతీయ విజేతకు 32 ఇంచుల టీవీ అందజేయనున్నారు. అలాగే మరో 200 మందిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, డీసీఎం రవి, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలు వీరే
ప్రథమ బహుమతి
సొప్పదండి వేణుకృష్ణ, సిద్దిపేట
ద్వితీయ బహుమతి
జి.సువర్ణలక్ష్మి, హైదరాబాద్
తృతీయ బహుమతి
ఎం.చెన్నయ్య, నాగర్‌కర్నూల్

కన్సొలేషన్ బహుమతుల విజేతలు 7

ఇంతకు ముందు, ఇకపైనా ఆంధ్రజ్యోతే



చాలా రోజులుగా మేం 'ఆంధ్రజ్యోతి' పాఠకులుగా ఉన్నాం. పోస్టు ద్వారా కూపన్లను పంపించాం. మొదటి బహుమతిగా బైక్ వచ్చిందని 'ఆంధ్రజ్యోతి' నుంచి ఫోన్ రాగానే చాలా సంతోషం అనిపించింది. వార్తల్లోనే కాదు ఆంధ్రజ్యోతి చేసే ప్రతిపనిలోనూ జెన్యూనిటీ ఉంటుందని అనిపించింది. ఇంతకు ముందు, ఇకపైనా మాఇంట్లో ఉండే పత్రిక కేవలం ఆంధ్రజ్యోతి మాత్రమే. థ్యాంక్యూ ఆంధ్రజ్యోతి.

\- సొప్పదండి వేణుకృష్ణ, మొదటి బహుమతి విజేత

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే అభిమానం



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే మా కుటుంబానికి అభిమానం. పదేళ్లుగా పత్రిక చదువుతుంటాను. సంస్థ ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసే 'కొత్త పలుకు' ఆసక్తిగా ఉంటుంది. రెండేళ్లుగా లక్కీడ్రా కూపన్లను పంపిస్తున్నాను. ఈ సంవత్సరం రెండో బహుమతి గెలుపొందడం ఆనందంగా ఉంది.

\- జి.సువర్ణ లక్ష్మి, హైదరాబాద్

రైతులకు నష్ట పరిహారం

అందిస్తాం

» వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్యాల మండలం హకీంపేట్‌కు సంబంధించిన 114 మంది రైతులతో సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హకీంపేటలో మొత్తం 146.34 ఎకరాల పట్టా భూమి ఉందని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులతో అగ్రిమెంట్ తీసుకొని చర్యలు చేపడతామన్నారు. జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ నిర్ణయం ప్రకారం అవార్డు, చెక్ పంపిణీ ఉంటుందన్నారు. సమ్మతి ఇచ్చిన రైతులకు ఒకే విడతలో నష్ట పరిహారం చెక్కుల ద్వారా చెల్లించనున్నట్లు వివరించారు. ఎకరానికి రూ.20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యానాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఆర్అండ్‌బీ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ వీవీటీ శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమాసుల్తానా, దుద్యాల మండల తహసీల్దార్ కిషన్, హకీంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరు బల్దియాకు ముగ్గురు టీపీబీవోల నియామకం

తాండూరు, మార్చి25(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీకి టౌన్ అండ్ క్రంటీ ప్లానింగ్ అధికారులు ముగ్గురు టీపీబీవోలను నియమించారు. కొత్త నోటిఫికేషన్ల ద్వారా నియామకమైన తలారి నరేశ్, ఆర్.వంశీధర్, శాంతిప్రియలను తాండూరుకి టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్లుగా నియమించారు. గతంలో సిబ్బంది లేక ఉన్న సిబ్బంది పని చేయక తాండూరు మున్సిపాలిటీలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వీరి నియామకంతోనైనా టౌన్ ప్లానింగ్ విభాగం గాడిలో పడుతుందా అన్న చర్చ కొనసాగుతోంది.

దొడ్డు బియ్యం నిల్వల మాటేంటీ?

నేటితో ముగియనున్న మార్చి నెల రేషన్ పంపిణీ
ఆందోళనలో రేషన్ డీలర్లు
ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీకి సన్నాహాలు
జిల్లాలో మొత్తం 2,63,573 రేషన్‌కార్డులు

అవి ఖాళీ చేస్తేనే... సన్న బియ్యం స్టోరేజీకి అవకాశం

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఓ వైపు యంత్రాంగం సన్నాహాలు చేస్తుండగా, దుకాణాల్లోని దొడ్డు బియ్యం నిల్వలపై డీలర్లలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏ రేషన్ దుకాణంలోనైనా బియ్యం తీసుకునే సదుపాయం ఉండడంతో డీలర్లు తమ కోటాకు మించి బియ్యం తీసుకురావడంతో నిల్వలు పేరుకు పోయాయి. ప్రతీనెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా, ఈనెల బియ్యం పంపిణీని ఆలస్యంగా ప్రారంభించారు. ఇప్పటి వరకు ఇంకా రేషన్ బియ్యం పంపిణీ పూర్తి కాలేదు. మంగళవారం వరకు రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ పూర్తి చేయాలని భావించినా.. బుధవారం వరకు పొడిగించారు. రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యం తీసుకోకుండానే సన్నబియ్యం పంపిణీకి చర్యలు తీసుకోవడం డీలర్లను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నెల బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో దుకాణాల్లో బియ్యం నిల్వలు ఇంకా ఉన్నాయి. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం దొడ్డు బియ్యం నిల్వలను ఏమి చేయాలనే విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దుకాణాల్లో దొడ్డు బియ్యం

మిగతా 8వ పేజీలో...



వికారాబాద్‌లోని ఓ రేషన్ దుకాణంలో మిగిలిన దొడ్డు బియ్యం

బియ్యం కోటా 5,306 మెట్రిక్ టన్నులు..

జిల్లాలో మొత్తం 2,63,573 రేషన్‌కార్డులు ఉండగా, వీటిలో ఆహార భద్రత కార్డులు 2,36,881, అంత్యోదయ 26,656, అన్నపూర్ణ కార్డులు 36 ఉన్నాయి. ఈ కార్డులకు రేషన్ అందించేందుకు ప్రతి నెలా 5,306 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరమవుతాయి. రేషన్ దుకాణాల ద్వారా ఆహార భద్రతాకార్డు దారులకు ఒక్కో యూనిట్‌కు ఆరు కిలోల వంతున బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుండగా అంత్యోదయ కార్డుకు 35కిలోలు, అన్నపూర్ణ అన్నయోజన కార్డుకు 10కిలోలు ఉచితంగా పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సైంటిస్టు విజయేందర్‌రావు

ఆహార పరిశోధనలను వేగవంతం చేయాలి

మేడ్చల్ టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆహార పరిశోధనలను వేగవంతం చేసి ఉత్పత్తులను పెంచాలని పెంచాలని సీఎస్ఐఆర్ సైంటిస్టు విజయేందర్‌రావు తెలిపారు. మల్లారెడ్డి యూనివర్సిటీలో మంగళవారం 'ది నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ న్యూహారిజన్స్ ఇన్ ఫుడ్‌సైన్స్'పై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. రెండురోజుల పాటు జరిగే సదస్సులో 320 మంది ప్రముఖులు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వక్తలు వీఎస్‌కే రెడ్డి, మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుధీర్‌కుమార్, రిజిస్ట్రార్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బరితెగిస్తున్న మట్టి మాఫియా!

సీలింగ్ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు

రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా తరలింపు
చేతులెత్తేసిన కిందిస్థాయి ఉద్యోగులు
విషయం తెలిసినా పట్టించుకోని ఉన్నతాధికారులు
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు



మట్టి తవ్వకాలు ఇలా

కీసర, మార్చి25(ఆంధ్రజ్యోతి): మట్టి మాఫియా బరి తెగిస్తోంది. నియమ, నిబంధనలకు విరుద్ధంగా సీలింగ్ భూముల్లో ఇష్టారీతిన మట్టిని తవ్వేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా లారీలు, టిప్పర్లలో మట్టిని తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఆ లారీలను కింది స్థాయి రెవెన్యూ అధికారులు పట్టుకున్నా.. బెదిరింపులకు పాల్పడుతున్న దుస్థితి. కిందిస్థాయి ఉద్యోగులకు ఉన్నతాధికారుల సహకారం లేకపోవడంతో ఆ అధికారి పోలీస్ స్టేషన్‌లో

మిగతా 8వ పేజీలో...

చర్యలు తీసుకుంటాం



కొన్ని రోజులుగా కీసరలో జరుగుతున్న మట్టి దందాపై ప్రత్యేక దృష్టి సారించాం. అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్న లారీలను పోలీస్ స్టేషన్ తరలించేందుకు డ్రైవర్లు లేకపోవడంతో, అదును చూసుకొని దందా చేసే లారీ డ్రైవర్లు లారీలతో సహా అక్కడినుంచి పరారయ్యారు. లారీల నంబర్లు ఉన్నాయి. కేసు నమోదు చేసి చర్యలు తీసకుంటాం.

\-అశోక్, తహసీల్దార్, కీసర



వైభవంగా పాంబండ రథోత్సవం

కులకచర్ల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సోమవారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరిగింది. వేలాది మంది భక్తులు పాల్గొని రథాన్ని స్వామి వారి పాదాల వరకు లాగారు. చైర్మన్ కోట్ల మైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్యలు దగ్గరుండి కార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్ని మినరల్ మైన్స్‌ను వేలం వేస్తాం

» రాయల్టీ చెల్లించకుండా ముడిసరుకు తరలిస్తే చర్యలు
» లీజులుంటేనే నాపరాతి తవ్వకాలు చేపట్టాలి
» ప్రాంతీయ మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ గోవిందరాజు



తాండూరురూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మినరల్ మైన్స్ అన్నింటినీ త్వరలోనే వేలం వేసేందుకు ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందని ప్రాంతీయ మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ గోవిందరాజు తెలిపారు. మంగళవారం తాండూరు పట్టణంలోని మైన్స్ కార్యాలయంలో ఆయన తనిఖీ నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్ నాపరాతి గనుల నుంచి రాయల్టీ పత్రాలు లేకుండా నాపరాళ్లను లారీలో తరలిస్తుండగా, తనిఖీలు నిర్వహించి 11 లారీలను సీజ్ చేశామన్నారు. తనిఖీలు తమకు కరన్‌కోట్ పోలీసులు సహకరించారని తెలిపారు. రాత్రి 12.30 గంటల సమయంలో అక్రమంగా తరలిస్తున్న లారీ డ్రైవర్(నెం.ఏపీ12వీ0152)అనిల్ అతివేగం, అజాగ్రత్తగా నడిపి తమ శాఖకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యకాంతారెడ్డిని ఢీ కొట్టాడన్నారు. తలకు తీవ్ర గాయాలైన అతన్ని పరామర్శించేందుకు తాండూరుకు వచ్చినట్లు తెలిపారు. రాయల్టీ లేకుండా దొంగతనంగా నాపరాళ్ల తరంచడం, రాష్ డ్రైవింగ్‌పై రెండు కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా లీజులు లేకుండా నాపరాతి గనుల్లో తవ్వకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తాండూరు మైన్స్ కార్యాలయంలో మినరల్స్‌కు సంబంధించిన పలు ఫైళ్లను పరిశీలించారు. ఆయన వెంట తాండూరు మైన్స్ ఏడీ సత్యనారాయణ, ఏజీ నాగరాజు, ఆర్ఐ నిర్మల తదితర సిబ్బంది ఉన్నారు.



ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాన్ని కూల్చివేసిన అధికారులు

పోచారంలో అక్రమ నిర్మాణం కూల్చివేత

ఘట్‌కేసర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పోచారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 35లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న భారీ భవనాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. పోచారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఇటీవల కలెక్టర్, హైడ్రా కమిషనర్, ఘట్‌కేసర్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం పోలీస్ బందోబస్తుతో వెళ్లిన రెవెన్యూ అధికారులు భవనాన్ని నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రజని హెచ్చరించారు. ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటే ఎలాంటి సమాచారం లేకుండా నిర్మాణాన్ని కూల్చివేయడం ఏమిటని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు


విధులు బహిష్కరించిన న్యాయవాదులు

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఓ న్యాయవాదిని దారుణంగా హత్య చేసిన ఘటనపై వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్, జూనియర్ న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోడం లేదని వారు విమర్శించారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

నాపరాళ్ల అక్రమ తరలింపు..లారీల సీజ్


కరన్‌కోట్ పోలీసుస్టేషన్ వద్ద సీజ్ చేసిన లారీలు

తాండూరు రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్ నాపరాతి గనుల నుంచి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా నాపరాళ్లను తరలిస్తున్న 11లారీలను సీజ్ చేసినట్లు తాండూరు మైన్స్ ఏడీ సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని జినుగుర్తి గ్రామశివారులో సోమవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్, తెలంగాణ రాష్ట్రంలోని ఓగీపూర్, మల్కాపూర్ నాపరాతి గనుల నుంచి అక్రమంగా నాపరాతిని తరలిస్తున్న 11లారీలను సీజ్ చేశామన్నారు. అట్టి లారీలపై పెద్ద ఎత్తున జరిమానా విధిస్తామన్నారు.

అంగన్‌వాడీలను అందంగా తీర్చిదిద్దుతాం


కేంద్రంలో సరుకులను పరిశీలిస్తున్న సీడీపీవో శ్రీలక్ష్మి

పెద్దేముల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దుతున్నామని సీడీపీవో శ్రీలక్ష్మి అన్నారు. మండల కేంద్రంతో పాటు చైతన్యనగర్ గ్రామాల్లో సీడీపీవో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లలో వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. రిజిష్టర్లలో పేర్కొన్న విధంగా స్టాకు ఉందా.. లేదా.. అని క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి నాగరాణి పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కొడంగల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి విశేషపూజలతో పారువేట మండపంలో వేంచేపు నిర్వహించారు.


వేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

సమయపాలన పాటించకుంటే చర్యలు

డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు


డాక్టర్లతో మాట్లాడుతున్న నాగేంద్రబాబు

షాబాద్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): డాక్టర్లు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు హెచ్చరించారు. సోమవారం 'సమయానికి రాని డాక్టర్లు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో మంగళవారం షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. డాక్టర్ తబసుమ్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రాజేశ్

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

శంషాబాద్‌రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేశ్ అన్నారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో పీస్‌కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలను స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషినల్ డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐలు నరేందర్‌రెడ్డి, బాల్‌రాజ్, ప్రసాద్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

బొంరాస్‌పేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొత్తూర్ నుంచి మహంతీపూర్ వరకు బీటీ రోడ్డు పనులు, కొత్తూర్‌లో పల్లె దవాఖానాతో పాటు అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, దేశ్యానాయక్, మల్లేశ్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన గురుకుల విద్యార్థిని


అధ్యాపక బృందంతో స్వతికాంజలి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఘట్‌కేసర్‌మున్సిపాలిటీ, అంకుశాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ (మహేంద్రహిల్స్) కళాశాల విద్యార్థిని స్వతికాంజలి సత్తాచాటింది. హైదరాబాద్‌లోని గౌడియం ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో జరిగిన 1000 మీటర్ల పరుగు విభాగంలో కాంస్యం, 400 మీటర్ల పరుగు విభాగంలో రజత పతకం సాధించింది. ప్రశంసాపత్రంతో పాటు రూ.2500నగదు బహుమతి గెలుచుకుంది. దీంతో కళాశాల ప్రిన్సిపల్ స్నేహలత, పీడీ బిక్షపతి యాదవ్ ఆమెను అభినందించారు.

నూతన విద్యావిధానంతో విప్లవాత్మక మార్పు

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జయచంద్ర రెడ్డి


కంప్యూటర్‌ల్యాబ్ ప్రారంభిస్తున్న అధికారులు

కేశంపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నూతన విద్యావిధానంతో విద్యార్థుల్లో విప్లవాత్మక మార్పు వస్తుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జయచంద్రరెడ్డి అన్నారు. కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్‌లో కృత్రిమ మేధస్సును(ఏఐ)ఉపయోగించి విద్యార్థులకు సామర్థ్యాలను నేర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, శరత్ చంద్ర, స్వప్న, ఉమాదేవి, లలితకుమారి పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో పాల్గొన్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ ఠాగూర్, చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, ఆంధ్రజ్యోతి అడ్వటైజ్‌మెంట్ జీఎం శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి మురళీకృష్ణ

కన్సొలేషన్ విజేతలు వీరే...

సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా
1.	ఎస్.శ్రీనివాస్	ముస్త్యాల	సిద్దిపేట
2.	రాఘవేంద్రరావు	ఉప్పల్	హైదరాబాద్
3.	అమయా ఫాతిమా	సంగపూర్	సిద్దిపేట
4.	మహబూబ్ సుభానా	హయత్‌నగర్	రంగారెడ్డి
5.	పి. లలితకుమారి	కొత్తపేట	హైదరాబాద్
6.	పి.సంజన	సంగారెడ్డి	సంగారెడ్డి
7.	వి. అజయ్‌కుమార్	సికింద్రాబాద్	హైదరాబాద్
8.	కె.కృష్ణారావు	కొత్తపేట	హైదరాబాద్
9.	వీరేశం శివనూరి	నాగోల్	హైదరాబాద్
10.	సాయిరోహిత్ పాతూరి	మెహిదీపట్నం	హైదరాబాద్
11.	ఎం. సార్లకుమారి	ముసారంబాగ్	హైదరాబాద్
12.	ఎస్.వెంకటేశ్వరరావు	నిజాంపేట్	హైదరాబాద్
13.	ఎం.గణేష్	సిద్దిపేట	సిద్దిపేట
14.	సత్యనారాయణ	తుకారాంగేట్	హైదరాబాద్
15.	శేషుపద్మనాభరావు	జహీరాబాద్	సంగారెడ్డి
16.	పాండు రంగారావు	మాదాపూర్	హైదరాబాద్
17.	బి.శ్రీహరి	దోమలగూడ	హైదరాబాద్
18.	కె. సోమశేఖర్‌రెడ్డి	జగద్గిరిగుట్ట	హైదరాబాద్
19.	ఎండీ.అబ్దుల్ అలీం	బహదూర్‌పురా	హైదరాబాద్
20	శ్రీహన్	మలక్‌పేట	హైదరాబాద్
21	కె.రామచంద్రరావు	ఎర్రగడ్డ	హైదరాబాద్
22.	వి.సాంబశివరావు	బండ్లగూడ	హైదరాబాద్
23.	పి.స్నేహ	జహీరాబాద్	సంగారెడ్డి
24.	డాక్టర్ పి.ప్రసాద్ రావు	ఉప్పల్	హైదరాబాద్
25.	బి. శ్రీహరి	కొంపల్లి	మేడ్చల్
26.	జి.నవీన్	హవేలిఘణాపూర్	మెదక్
27.	వి.నారాయణమ్మ	నాచారం	హైదరాబాద్
28.	పి.లింగంగౌడ్	శివంపేట	మెదక్
29.	ఎం.శ్రీరాములు	ఖైరతాబాద్	హైదరాబాద్
30.	పి. భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్
31.	కె.వెంకటేష్	బోరబండ	హైదరాబాద్
32.	సీహెచ్. భద్ర	అత్తాపూర్	హైదరాబాద్
33.	కె.అమృతరావు	ఇంద్ర కాలనీ	సంగారెడ్డి
34.	కె.వినోద్	సిద్దిపేట	సిద్దిపేట
35.	పి. హద్విత	కుత్బుల్లాపూర్	హైదరాబాద్
36.	ఎస్. మల్లికార్జున్‌రావు	జగద్గిరిగుట్ట	హైదరాబాద్
37.	కె.సుధాకర్‌రెడ్డి	చైతన్యపురి	హైదరాబాద్
38.	బి.కస్తూరి దేవి	ఉప్పల్	హైదరాబాద్
39.	బి. శశిరేఖ	బర్కత్‌పుర	హైదరాబాద్
40.	ఎన్. భవిష్యరెడ్డి	ఉప్పల్	హైదరాబాద్
41.	టి.హరి ప్రసాద్	గండిపేట	హైదరాబాద్
42.	ఎస్. కృష్ణ	సరూర్‌నగర్	హైదరాబాద్
43.	ఎం.జయలక్ష్మి	అల్వాల్	హైదరాబాద్
44.	సాబీర్‌పాషా	మల్కాజ్‌గిరి	హైదరాబాద్
45.	సి.వెంకటేశ్వరరావు	గోల్కొండ	హైదరాబాద్
46.	మహమ్మద్ మదార్	సిద్దిపేట	సిద్దిపేట
47.	జి.సునీత	ముషీరాబాద్	హైదరాబాద్
48.	ఎస్‌కే. సమీర్	గజ్వేల్	సిద్దిపేట
49.	విధాతరాణి	యూసఫ్‌గూడ	హైదరాబాద్
50.	జి. కార్తీక్	షేక్‌పేట	హైదరాబాద్
51.	పి.వర్షిత	సరూర్‌నగర్	హైదరాబాద్
52.	మన్విత్	సికింద్రాబాద్	హైదరాబాద్
53.	వర్షిణి	దమ్మాయిగూడ	మేడ్చల్
54.	కేఆర్.రెడ్డి	జీడిమెట్ల	హైదరాబాద్
55.	డి.శ్రుతి	ఎస్ఆర్ నగర్	హైదరాబాద్
56.	పి. సమన్వితరెడ్డి	బోరబండ	హైదరాబాద్
57	పి.అనుపమ	అమీర్‌పేట	హైదరాబాద్
58.	డి. రేఖ	చేర్యాల్	సిద్దిపేట
59.	కె శ్రీదేవి	సిద్దిపేట	సిద్దిపేట
60.	టి.సందీప్	సిద్దిపేట	సిద్దిపేట
61.	ఎన్. హరిబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్
62.	శ్రీశైలం	షాద్‌నగర్	రంగారెడ్డి
63.	ఎస్. సుమీరా	రహమత్‌నగర్	హైదరాబాద్
64.	జి.వింధ్యాప్రకాష్	జవహర్‌నగర్	హైదరాబాద్
65.	వి.నాగపుష్పవతి	గచ్చిబౌలి	హైదరాబాద్
66.	జి.రమణ	చందానగర్	హైదరాబాద్
67.	కె.లావణ్య	హైదర్షాకోట్	హైదరాబాద్
68.	ఎ. హనుమంతుడు	దీనదయాళ్‌నగర్	హైదరాబాద్
69.	ఎ.ఫాతిమా	రాజేంద్రనగర్	రంగారెడ్డి
70.	జి.మహేష్	శంకర్‌పల్లి	రంగారెడ్డి
71.	కె.శివవర్షిత	ధరూర్	వికారాబాద్
72.	డి.స్వప్న	గజ్వేల్	సిద్దిపేట
73.	పి.భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్
74.	డి. సవిత	ఎల్‌బీనగర్	హైదరాబాద్
75.	కె. నేహశ్రీ	బోరబండ	హైదరాబాద్
76.	డి.వెంకటరమణారెడ్డి	బండ్లగూడ	హైదరాబాద్
77.	జె.సంతోషిమాత	సిద్దిపేట	సిద్దిపేట
78.	కె.నవీన	ఉప్పల్	హైదరాబాద్
79.	కె.వెంకటేష్	కేశంపేట్	రంగారెడ్డి
80.	బి. మోహిత్‌శ్రీసాయితేజ	బాలానగర్	హైదరాబాద్
81.	యు.రచన	మాదాపూర్	హైదరాబాద్
82.	ఎస్.రామనాథబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్
83.	డి.గోవిందమ్మ	యూసఫ్‌గూడ	హైదరాబాద్
84.	డాక్టర్ నిహంత్‌రెడ్డి	బాలానగర్	హైదరాబాద్
85.	బి.ప్రియరంజన్	హయత్‌నగర్	రంగారెడ్డి
86.	ఎం. రాజు	చిల్కూరు	రంగారెడ్డి
87.	వి. పవన్ కార్తీక్	మియాపూర్	హైదరాబాద్
88.	పి.కనకప్రసాద్	బాలానగర్	హైదరాబాద్
89.	టి.వినిత	సిద్దిపేట	సిద్దిపేట
90.	ఎస్.వీరేశం	ఉప్పల్	హైదరాబాద్
91.	కె.పద్మావతి	మౌలాలి	హైదరాబాద్
92.	పి.ప్రేమలత	ఫిర్జాదిగూడ	హైదరాబాద్
93.	టి.వెంకట నరేంద్రనాథ్	రామంతపూర్	హైదరాబాద్
94.	కె.లక్ష్మణ్	బాగ్‌అంబర్‌పేట్	హైదరాబాద్
95.	కె.రామచంద్రరావు	మారేడ్‌పల్లి	హైదరాబాద్
96.	కె.లోకేష్	ముసారాంబాగ్	హైదరాబాద్
97.	ఎ.శంకర్	బాలాపూర్	హైదరాబాద్
98.	ఓ. ప్రవీణ్ కుమార్	మోతీనగర్	హైదరాబాద్
99	కె. మదనాచారి	దమ్మాయిగూడ	మేడ్చల్
100.	జి.రుద్ర	సదాశివపేట	సంగారెడ్డి

సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా
101	జి. మంజుల	వెలికట్ట	సిద్దిపేట
102.	ఎ.రామచంద్రారెడ్డి	చేర్యాల	సిద్దిపేట
103	బి.అశోక్	గోల్నాక	హైదరాబాద్
104.	వి. లక్ష్మి	కొత్తపేట	హైదరాబాద్
105	ఎండి. షంషీర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
106	ఎం.డి.విక్టోరియా	లాలాగూడ	హైదరాబాద్
107.	బి.నరేష్	తాండూరు	వికారాబాద్
108	పి. దీప్తి	పద్మారావునగర్	హైదరాబాద్
109	ఎన్.జితేంద్ర సాయి	షేక్‌పేట్	హైదరాబాద్
110	జి.అద్విత్	కొండాపూర్	హైదరాబాద్
111	ఎం. భవిక	బోరబండ	హైదరాబాద్
112	కె.శ్రీనివాస్ రెడ్డి	దోమ	వికారాబాద్
113	గడ్డం సురేఖ	ఎల్కతుర్తి	వరంగల్
114	సీహెచ్ చంద్రకళాధర్‌రావు	బేగంపేట	హైదరాబాద్
115	సి.బి. శ్రీ రంగస్వామి	మల్లంపేట	హైదరాబాద్
116	డాక్టర్ నందుల బుచ్చిరామయ్య	మాసబ్‌ట్యాంక్	హైదరాబాద్
117	కె.బస్వరాజ్	టేక్మాల్	మెదక్
118	ఎం.ఆషాలత	గీతానగర్	సంగారెడ్డి
119	జి.బాలచందర్	ఆందోల్	సంగారెడ్డి
120	ఎం. రాములు	మెదక్	సిద్దిపేట
121	బి.వి. రమణరావు	అమీర్‌పేట	హైదరాబాద్
122	పి.మహేశ్వరి	మెట్టుగూడ	హైదరాబాద్
123	పి.కృష్ణమూర్తి	ఖైరతాబాద్	హైదరాబాద్
124.	యు.సుజాత	రామచంద్రపురం	సంగారెడ్డి
125	ఎ. హిమబిందు	పరిగి	వికారాబాద్
126	జె.కాశీనాథ్	హఫీజ్‌పేట్	హైదరాబాద్
127	టి.పార్థీవ్ కృష్ణ	శంషాబాద్	రంగారెడ్డి
128	సి.చంద్రకళ	మెహిదీపట్నం	హైదరాబాద్
129	టి. వీరేశం	నిజాంపేట	హైదరాబాద్
130	ఎండి.సనా	గజ్వేల్	సిద్దిపేట
131	డి.ఇందిర	విద్యానగర్	హైదరాబాద్
132	ఎస్. శేఖర్	హస్తినాపురం	హైదరాబాద్
133	కె.సిద్దిరెడ్డి	బోడుప్పల్	హైదరాబాద్
134	వి. నిత్య	మియాపూర్	హైదరాబాద్
135	ఇ.నవిత్‌రెడ్డి	షాద్‌నగర్	రంగారెడ్డి
136	కె.బాలాగౌడ్	నారాయణఖేడ్	సంగారెడ్డి
137	టి.లక్ష్మి	ఫిల్మ్‌నగర్	హైదరాబాద్
138	కె. పున్నం రాజు	అంబర్‌పేట్	హైదరాబాద్
139	ఎండి. జాఫర్	మేడ్చల్	రంగారెడ్డి
140	ఎం.ప్రత్యూష	పంజాగుట్ట	హైదరాబాద్
141	వై.మాధురి	యాప్రాల్	హైదరాబాద్
142	ఎం.కృష్ణ మోహన్	ఖైరతాబాద్	హైదరాబాద్
143	టి.రామకృష్ణారావు	ఆదిత్యనగర్	హైదరాబాద్
144	పి.బాలయ్య	హుస్నాబాద్	సిద్దిపేట
145	సి. విజయ్‌కుమార్	చేర్యాల	సిద్దిపేట
146	ఇ.శ్రీకాంత్	రామాయంపేట	మెదక్
147	టి.తేజోభాస్కర్	అల్వాల్	హైదరాబాద్
148	ఎం.సహస్ర	కులకచర్ల	వికారాబాద్
149	పి. పద్మ	బాలానగర్	హైదరాబాద్
150	డి. ఆంజనేయులు	ఆమనగల్	రంగారెడ్డి
151	జి.సాగర్	హుస్నాబాద్	సిద్దిపేట
152	షేక్ కమల్‌బాషా	గోల్కొండ	హైదరాబాద్
153	బి. సోమారెడ్డి	ఫిర్జాదిగూడ	హైదరాబాద్
154	జి.శ్రీదేవి	కొత్తూరు	రంగారెడ్డి
155	పి.హనుమంత్ రెడ్డి	అబ్దులపూర్‌మెట్	రంగారెడ్డి
156	వి.ఆధ్యరెడ్డి	నంగునూర్	సిద్దిపేట
157	బి.విద్యాసాగర్	జహీరాబాద్	సంగారెడ్డి
158	బి.కృష్ణ	గోషామహల్	హైదరాబాద్
159	డి.భరత్	షాద్‌నగర్	రంగారెడ్డి
160	వి.హేమహర్షిత	నాచారం	హైదరాబాద్
161	బి.సత్యనారాయణ	పొన్నాల	మేడ్చల్
162	బి.నవీన్‌యాదవ్	అల్మాస్‌గూడ	రంగారెడ్డి
163	ఎం.కార్తీక్	హఫీజ్ నగర్	హైదరాబాద్
164	ఎం. నర్సింహులు	పటాన్‌చెరు	సంగారెడ్డి
165	ఎం.వినోదమోహన్‌రెడ్డి	మేడ్చల్	మేడ్చల్
166	సయ్యద్ అమీర్ పీర్	టోలిచౌకి	హైదరాబాద్
167	ఎస్.వీరన్న	పోతిరెడ్డిపల్లి	సంగారెడ్డి
168	టి.సత్యనారాయణ	నాగోల్	హైదరాబాద్
169	జి.శ్యామ్ రావు	కళాసిగూడ	హైదరాబాద్
170	టి.సుశీల	హిమాయత్‌నగర్	హైదరాబాద్
171	టి.రాధాకృష్ణమూర్తి	చిక్కడపల్లి	హైదరాబాద్
172	టి. ఆశ్రీత్ రెడ్డి	ఘట్‌కేసర్	మేడ్చల్
173	వి. జయతులసి	సఫిల్‌గూడ	హైదరాబాద్
174	జి.అన్విత్	దుబ్బాక	సిద్దిపేట
175	బి.రామచందర్	ఉప్పల్	హైదరాబాద్
176	టి. సమీర్ కుమార్	జీరంగూడ	హైదరాబాద్
177	టి. మల్లేశం	కూకట్‌పల్లి	హైదరాబాద్
178	ఎస్.రహీనా	బోరబండ	హైదరాబాద్
179	వై. రాజేశ్వరి	మల్కాజిగిరి	హైదరాబాద్
180	వి. శ్రీదేవి	మోతీనగర్	హైదరాబాద్
181	ఎస్. రామస్వామి	నాగారం	మేడ్చల్
182	ఎన్. స్వర్ణకుమారిదేవి	కూకట్‌పల్లి	హైదరాబాద్
183	ఎస్.మహేందర్	అల్వాల్	హైదరాబాద్
184	డి.రాజు	హౌసింగ్ బోర్డు	మెదక్
185.	టి.లావణ్య	నేరేడ్‌మెట్	హైదరాబాద్
186	వి.జయశ్రీ	మెదక్	మెదక్
187	ఎండి. షంషీర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
188	ఎం.లక్ష్మి	మల్కాజిగిరి	హైదరాబాద్
189	సి.నరేష్	మనోహరాబాద్	మెదక్
190	సి.రాజ్యలక్ష్మి	బంజారాహిల్స్	హైదరాబాద్
191	జి.వైష్ణవి	దుబ్బాక	సిద్దిపేట
192	మేఘన	సికింద్రాబాద్	హైదరాబాద్
193	ఎం.సాయిసుజన	కొంపల్లి	మేడ్చల్
194	కె.సాయిశాంతి	హస్తినాపురం	హైదరాబాద్
195	డి.పరమేశ్వర్	రాజేంద్రనగర్	రంగారెడ్డి
196	ఎం.అనీష్ రెడ్డి	సంగారెడ్డి	సంగారెడ్డి
197	దేవేందర్	చింతల్	హైదరాబాద్
198	ఎ.తనిష్క	ఆసిఫ్‌నగర్	హైదరాబాద్
199	పి. సత్యనారాయణ	రాంనగర్	సిద్దిపేట
200	రాజు	బోరబండ	హైదరాబాద్

డెయిరీ ఫామ్‌లో పెట్టుబడుల పేరుతో

రూ.20 కోట్ల మేర మోసం

10 గేదెలకు రూ.13 లక్షల చొప్పున వసూళ్లు

నెలకు రూ.2 నుంచి రూ.3 వరకు వడ్డీ ఆశ

కొందరు కోటిన్నర వరకు పెట్టుబడి

హైదరాబాద్ సిటీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): 'పది గేదెలకు రూ.13లక్షలు పెట్టుబడిగా పెడితే ప్రతీ నెలా రూ.2 నుంచి రూ.3 వడ్డీతో మీకు తిరిగి చెల్లిస్తాం. మా దగ్గర 500 వరకు గేదెలు ఉన్నాయి. దశాబ్దకాలంగా డెయిరీ ఫామ్ వ్యాపారం చేస్తున్నాం. గేదె పాల ద్వారా మంచి ఆదాయం వస్తుంది' అని నమ్మించి రూ.15 కోట్ల నుంచి 20 కోట్ల వసూలు చేసి నట్టేట ముంచారు.

పత్రికలో ఆకట్టుకునే ప్రకటన

'16ఏళ్లుగా విజయవంతంగా నడుస్తున్న డెయిరీ ఫామ్ వ్యాపారానికి మంచి పెట్టుబడిదారులు కావలెను. ప్రతి నెలా మంచి ఆదాయం ఉంటుంది' అని పత్రికలో (ఆంధ్రజ్యోతి కాదు) యాడ్ ఇచ్చారు. తమను సంప్రదించిన వారితో అజీజ్‌నగర్ కొండపల్లి డెయిరీ ఫార్మ్ డైరెక్టర్లుగా వేముల సుబ్బారావు, వేముల కుమారి, కె.రెడ్డప్ప మాట్లాడేవారు. తమ వద్ద సుమారు 500 గేదెలు ఉన్నాయని నమ్మించేవారు. వ్యాపార విస్తరణ కోసమంటూ 10 గేదెలకు రూ.13లక్షల చొప్పున కొందరితో కోటిన్నర వరకు పెట్టుబడిగా తీసుకున్నారు. తీసుకున్న డబ్బులకు వేముల సుబ్బారావు ప్రామిసరీ నోటును, చెక్కులను ఇచ్చారు.



ఒకటి, రెండు నెలలపాటు..

ఒకటి, రెండు నెలల పాటు చెప్పిన ప్రకారం వడ్డీ, లాభాల పేరుతో డబ్బులు చెల్లించేవారు. ఆ తర్వాత ఇవ్వడం మానేశారు. పెట్టుబడిదారులు నిలదీస్తే రకరకాల కారణాలతో తప్పించుకునేవారు. దీంతో బాధితులు అజీజ్‌నగర్‌కు వెళ్తే అక్కడ డెయిరీ ఫామ్ లేదు. గేదెలు కనిపించలేదు. వెంటనే వేముల సుబ్బారావు, రెడ్డప్పకు ఫోన్ చేస్తే ఫోన్లు పని చేయలేదు. దీంతో మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.15 కోట్ల నుంచి 20 కోట్ల మేర మోసం చేసినట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు కేసును సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి అప్పగించారు.

దివాళా తీశామంటూ..

డెయిరీ ఫామ్ పెట్టి దివాళా తీశామని పిటిషన్లు వేయడానికి సిద్ధమవుతున్నట్లుగా వేముల సుబ్బారావు వాట్సాప్ కాల్ చేసి కొందరికి సమాచారం ఇచ్చారని బాధితులు వాపోయారు. అదే నిజమైతే తమకు తీరని అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు. తమకు జరిగిన మోసంపై బాధితులు సీఎం రేవంత్‌రెడ్డికి కూడా లేఖలు రాశారు. కాగా, అజీజ్‌నగర్ సమీపంలోని నాగిరెడ్డిగూడలో మాజీ మంత్రి బంధువైన శ్రీనివాసరావుకు చెందిన 14 ఎకరాల భూమిని లీజుకు తీసుకొని వేముల సుబ్బారావు, అతని భార్య, కుమారుడు కలిసి కొండపల్లి డెయిరీ ఫామ్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

నాయకులు సహనాన్ని

పాటించాలి

» టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నాయకులు సహనాన్ని పాటించాలని, వాక్‌శుద్ధితో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. షాద్‌నగర్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అధికారమే లక్ష్యంగా ఓటు బ్యాంకు రాజకీయాలు చేయొద్దని, ఉచితాలతో ప్రజలను సోమరులుగా మార్చొద్దన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలంగాణాకు వస్తే తమ పార్టీకి పతనం తప్పదని కొందరు భయపడుతున్నారని ఆరోపించారు.

ఆలయ భూమి కబ్జాకు యత్నం

» అడ్డుకున్న అధికారులు, గ్రామస్తులు

షాద్‌నగర్‌రూరల్, మార్చి25(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల శివారు- 1లో ఉన్న హనుమాన్ ఆలయానికి సంబంధించిన భూమి ఆక్రమణకు గురవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హనుమాన్ ఆలయానికి సర్వే నంబర్ 33/19లో 40 ఎకరాల భూమి ఉంది. ఆలయం పక్కన రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యక్తి కొంత భాగం ఆలయ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తున్నాడని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దేవాదాయ శాఖ అధికారులు గ్రామస్తులతో కలిసి అక్కడికి వెళ్లి నిర్మాణాన్ని నిలిపివేశారు. కొత్తపేట రహదారిలో రోడ్డుకు అవతలి వైపున ఆలయానికి సంబంధించిన భూమి సుమారు సుమారు రూ.50 లక్షలు విలువచేసే అర ఎకరం ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ఈఓ శివ కుమార్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. అలాగే భూమి మొత్తం సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు దరఖాస్తు చేశారు. ఆలయ భూమిలో రాళ్లు పాతుతుంటే గ్రామస్తులమంతా కలిసి అడ్డుకున్నామని వెలిజర్లకు చెందిన దొడ్డి రవీందర్ తెలిపారు. ఆలయ భూమికి సంబంధించి సర్వే చేస్తామని ఈఓ శివకుమార్ తెలిపారు.



కబ్జాకు గురైన ఆలయ భూమి

మహిళపై దాడి..

16 మందిపై కేసు

ఇబ్రహీంపట్నం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయపోల్‌లో ఓ ప్రేమ వివాహం విషయంలో మంగళవారం ఓ ఇంట్లో చొరబడి మహిళపై దాడి చేశారు. ఈ ఘటనలో పోలీసలు 16 మందిపై కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ గ్రామానికి చెందిన అచ్చన మహేష్ అదే గ్రామానికి చెందిన చేగూరి కావ్యశ్రీ ప్రేమించుకుంటున్నారు. రెండ్రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. ఈ పెళ్లి మహేష్ తల్లిదండ్రులు సుజాత, వెంకటేష్‌కు ఇష్టం లేదు. అయితే మంగళవారం ఉదయం కావ్యశ్రీ తల్లిదండ్రులైన సుజాత, వెంకటేష్‌తోపాటు మరికొందరు బంధువులు మహేష్ ఇంట్లోకి చొరబడి మహేశ్ సోదరి మౌనికపై దాడిచేసి గాయపరిచారు. దీంతో మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కావ్యశ్రీ తల్లిదండ్రులు సుజాత, వెంకటేష్‌సహా 16 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ జగదీష్ తెలిపారు.



కల్యాణం నిర్వహిస్తున్న దంపతులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

తాండూరురూరల్, మార్చి25(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం చెంగోల్‌లోని శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం మంగళవారం కనులపండువగా సాగింది. ఈ కల్యాణోత్సవంలో ఎస్.ఉమాదేవి, ఇంద్రసేనారెడ్డి దంపతులు వధూవరుల తరపున కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు కిషోర్ పంతులు, విజయ్ పంతులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్డె కృష్ణయ్య కల్యాణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. బావనోళ్ల నీలమ్మ, హన్మయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గౌడి మంజుల, వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రత్నమాల, రాము యాదవ్, సాయిపుత్ర హోంనీడ్స్ యజమాని, ధ్వజస్తంభం దాత బావనోళ్ల చంద్రకళ, శంకర్ యాదవ్‌తోపాటు పులేందర్, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటయ్య, విజయలక్ష్మి, ఎల్లప్ప, అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పల్లకీసేవా, స్వామివారి తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించారు.

మతసామరస్యానికి

ప్రతీక రంజాన్

శామీర్‌పేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మత సామరాస్యానికి ప్రతీక రంజాన్ అని స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని జామామసీద్‌లో మంగళవారం సాయంత్రం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ నాయకులు, ముస్లింలు మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.

దుద్యాల: మండలంలోని పోలెపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు విశాల్ మంగళవారం ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

తాండూరు: పట్టణం క్లాసిక్ గార్డెన్‌లో మంగళవాం తాండూరు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం మతపెద్దలను విఠల్‌రెడ్డి, శ్రీశైల్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు అప్పు(నయీం), సీనియర్ నాయకుడు పట్లోళ్ల నర్సింహులు, మాజీ కౌన్సిలర్ ముక్తార్ నాజ్ పాల్గొన్నారు.

ఇక్ఫాయ్ అంకుర సంస్థ, టీహబ్ మధ్య ఒప్పందం

శంకర్‌పల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలకు చెందిన ఇక్ఫాయ్ అంకుర సంస్థ-టీహబ్ ఫౌండేషన్ మధ్య మంగళవారం ఒప్పందం కుదిరింది. ఈమేరకు కళాశాలలోని ఇక్ఫాయ్ వైస్ ఛాన్సలర్ ఎల్. ఎస్ గణేష్, టీహబ్ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి సుజిత్ జాగీర్దార్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. వైస్ చాన్సలర్ ఎల్.ఎస్ గణేష్ మాట్లాడుతూ టీహబ్ ద్వారా ఇక్ఫాయ్‌లో చదువుతున్న విద్యార్థులకు టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన వస్తుందన్నారు. టీ హబ్ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి సుజిత్ జాగీర్దార్ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలకు సాంకేతిక సాయం చేయడంలో టీహబ్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీహబ్ సీనియర్ ఇన్వెస్టడ్ స్టార్టప్ ఫండ్ సీనియర్ డైరెక్టర్ చింటి రెడ్డి, చీఫ్ డెలివరీ అధికారి ఫణి, రిజిస్ట్రార్ విజయలక్ష్మి, ప్రొఫెసర్లు ఉన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

పరిగి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని పరిగి మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య సూచించారు. ఉన్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందశాతం రుణాల రికవరీ జరిగితే రెట్టింపు రుణాలు ఇస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా విభాగం అధికారిణి భాగ్యలక్ష్మి,వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో రోడ్డు ప్రమాదం

» స్కూటీపైకి దూసుకెళ్లిన లారీ

» భార్య దుర్మరణం, భర్త పరిస్థితి విషమం

» కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

కొత్తూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యంగా లారీని నడుపుతూ ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో పాటు స్కూటిపైకి దూసుకెళ్లడంతో దానిపై ఉన్న దంపతుల్లో భార్య అక్కడికక్కడే దుర్మరణం చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన హృదయ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘోర ప్రమాదంలో మహిళ మృతదేహం ఛిద్రమైంది. ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, స్థానికుల కథనం ప్రకారం.. తిమ్మాపూర్ జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ కుడివైపు బోల్తా పడింది. లారీ అంతటితో ఆగకుండా ఆ పక్కనే వెళ్తున్న స్కూటీపై నుంచి దూసుకుపోయింది. దీంతో స్కూటీపై వెళ్తున్న బోయ సక్కుబాయి(38) అక్కడికక్కడే మృతిచెందగా, ఆమె భర్త బోయ పాండు(45)కు తీవ్ర గాయాలయ్యాయి. పాండు పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.



సక్కుబాయి (ఫైల్)

భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే...

కల్వకుర్తి మండలం రఘుపతిపేటకు చెందిన బోయ పాండుతో కొందుర్గుకు చెందిన సక్కుబాయికి కొన్నేళ్ల క్రితం వివాహమైంది. కాగా, వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పాండు హైదరాబాద్ అంబర్‌పేటలోని సీపీఎల్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుండగా, సక్కుబాయి మహేశ్వరం మండలం నాగులదోని తండాలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. సక్కుబాయి కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఇటీవల మహేశ్వరం మండలానికి బదిలీపై వెళ్లింది. వీరు రామాంతపూర్‌లో నివాసం ఉంటున్నారు. సక్కుబాయి తల్లిగారిల్లు కొందుర్గుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కొత్తూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాక్టర్ బోల్తా పడగా, లారీ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర గంటపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, ఎస్ఐలు మురళీగౌడ్, సత్యశీలరెడ్డిలు తమ సిబ్బందితో కలిసి క్రేన్‌ల సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేశారు. సక్కుబాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు.

తాండూరు సమస్యలు పరిష్కరించండి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మంగళవారం రెండోసారి తాండూరు ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడారు. తాండూరులో మూడు సిమెంట్ ఫ్యాక్టరీలు, మైనింగ్, సుద్ద పరిశ్రమలు ఉన్నాయని దీంతో దాదాపు లక్షాకు పైగా ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడ్డారని చెప్పారు. దీంతో తాగునీటి సమస్య ఉందని చెప్పారు. మిషన్‌భగీరథ ద్వారా నాగర్‌కర్నూల్ నుంచి ప్రస్తుతం తాగు నీటి సరఫరా అవుతున్న సాంకేతిక సమస్యలు ఉత్పన్నమై సరఫరా నిలిచిపోతే పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షాకాలం సాయిపూర్, శాంతినగర్, హైదరాబాద్ రోడ్డు మార్గం చించోళి రోడ్డు ప్రాంతాలు వరద ముంపు గురవుతున్నాయని ఇందుకు కారణమైన చిలుక వాగు ప్రక్షాళనతో పాటు డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

బస్సులు ఆపని వారిపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులు ఆపకుండా రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని అవుషాపూర్‌కు చెందిన మహిళలు డిపో మేనేజర్‌కు పిర్యాదు చేశారు. అవుషాపూర్‌కు చెందిన అనిత, అరుణ ఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఎక్కగా అవుషాపూర్‌లో దిగుతామంటే అక్కడ బస్సు ఆగదని బలవంతంగా ఘట్‌కేసర్‌లోని బైపాస్ వద్ద దించేసి వెళ్లారని డీఎంకు పిర్యాదు చేశారు.

వరిలో జింకు లోపం

● రంగు మారుతున్న పంట
● వాతావరణ పరిస్థితులే కారణం
● నివారణ చర్యలు చేపట్టాలి
● వ్యవసాయ అధికారుల సూచన


దుద్యాల మండలంలో జింకు లోపంతో రంగు మారిన వరి

దుద్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో నీటిసౌకర్యం ఉన్న రైతులు ఎక్కువగా వరి పంటను సాగు చేస్తుంటారు. ఈ ఏడాది దుద్యాల మండలంలో 8,638, బొంరాస్‌పేట్ మండలంలో 9,600, కొడంగల్ మండలంలో 4,980, దౌల్తాబాద్ మండలంలో 14,449 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. అయితే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటకు జింకు లోపం ఉధృతి ఎక్కువగా ఉందని వ్యవసాయ శాఖ కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్ తెలిపారు. రైతులు సకాలంలో జింకు లోపం నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి ఆయన సూచించారు.

జింకు లోపానికి ప్రధాన కారణాలు

వరి పంటను ప్రతీ సంవత్సరం వేయడం, సేంద్రీయ ఎరువులను తగిన మోతాదులో వాడకపోవడం, నేలను చదును చేసి బాగు చేసే క్రమంలో ఒక్కసారిగా జింకు లోపం కనిపిస్తుంది. సంవత్సరం పాటు ఎక్కువ కాలం నీరు నిల్వ ఉంటూ మురుగు పోకుండా ఉండటం.

లక్షణాలు

ఎక్కువగా పల్లపు ప్రాంతాల్లో జింకు లోపం కనిపిస్తుంది. మొక్కలు గిడసబారి ఆకులపై బ్రౌన్ మచ్చలు కనిపిస్తాయి. మొక్కపై నుంచి మూడు లేదా నాలుగు ఆకుల మధ్య ఆకుపచ్చ రంగు కోల్పోయినప్పుడు పసుపు రంగులోకి మారుతాయి. నత్రజని ఎరువులు వేసినా పైరు పచ్చబడదు. లేత ఆకుల్లో ఈనెలు పాలిపోతాయి. కంకుల్లో తాలు ఏర్పడి ఆకులు సామర్థ్యం కోల్పోయి ఊదా రంగులోకి మారుతాయి. లక్షణాలు ఎక్కువగా ఉంటే ఆలస్యంగా పంట కోతకు వచ్చి దిగుబడి తగ్గుతుంది.

నివారణకు చేపట్టాల్సిన చర్యలు

వరి పంటలో జింకు లోపం కనిపిస్తే పొలంలోని పాత నీటిని తీసి కొత్త నీటిని పట్టాలి. దీంతో జింకు లభ్యత పెరుగుతుంది. ప్రతీ మూడు పైర్లకు ఒక సారి రెండు పంటలు పండించినట్లయితే ప్రతీ యాసంగి సీజన్‌లో ఎకరానికి 20కిలోల జింకు సల్ఫేట్ వేయాలి. లీటర్ నీటికి 20 గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు పిచికారి చేయాలి. భాస్వరం ఎరువుల వాడకానికి జింకు సల్ఫేట్ వాడకానికి మధ్య కనీసం మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధి అవసరం. పురుగు, తెగులు మందులతో జింకు సల్ఫేట్ ద్రావణాన్ని కలిపి పిచికారి చేయరాదు.

నివారణ చర్యలు చేపట్టాలి



తెగులును త్వరగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతితో పాటు అగ్గి తెగులు సమస్య ఎక్కువగా ఉంది. వరి పిలక దశలో ఎకరాకు 10-12 కిలోల కార్బో ఫ్యూరన్ 3 జీ గుళికలు లేదా 4 కిలోల క్లోరాన్ ట్రానిలిప్రోల్ పిచికారి చేస్తే కాండం తొలిచే పురుగును నివారించవచ్చు. 1.5మిల్లీ లీటర్ల ఐసో ప్రోథయోలీన్ లేదా 2.5మిల్లీ లీటర్ల కాసుగామైసిన్‌ను లీటర్ నీటితో కలిపి పిచికారి చేస్తే వరిలో అగ్గితెగులును నివారించవచ్చు.

- శంకర్‌రాథోడ్, కొడంగల్ ఏడీఏ

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి


పరిగి: నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు

పరిగి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆశావర్కర్లపై లాఠీ చార్జీ చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పరిగిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి మంగమ్మ పాల్గొన్నారు.

తాండూరు: ఆశావర్కర్లు, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం తాండూరు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తాండూరు నియోజకవర్గంలోని ఆశావర్కర్లు తరలి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్, అనిత, రాజేశ్వరి, రాధమ్మ, అరుణ పాల్గొన్నారు.

కులకచర్ల: సమస్యలు పరిష్కరించాలంటూ ఆశా కార్యకర్తలు మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో నిరసన తెలిపి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు

దోమ: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆశాకార్యకర్తలు మంగళవారం వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకనుగుణంగా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి


వికారాబాద్ సీఐకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్ బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉందని, ఎన్నికల్లో ఆ దొంగ నోట్లు ఓటర్లకు పంపిణీ చేశారని బండి సంజయ్ ఆరోపణలు చేశారని ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపోని ఆరోపణలు చేసి మనోభావాలను దెబ్బతీసే విధంగా బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. బండి సంజయ్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాన్‌రెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తాండూరు: బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో జరిగిన సన్మాన సభలో మాజీ సీఎం చంద్రశేఖర్ రావు గౌరవానికి భంగం కలిగేలా బండిసంజయ్ ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు దత్తాత్రేయ, వినోద్, తేజ పాల్గొన్నారు.

ధారూరు: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎస్ఐ అనితకు ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాములు, భీంసేన్, రహిమతుల్లాఖాన్, విజయ్, చిన్నయ్య గౌడ్, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

దొడ్డు బియ్యం నిల్వల మాటేంటీ?

(ఐదో పేజీ తరువాయి)

నిల్వలను ఖాళీ చేస్తేనే సన్న బియ్యం నిల్వలు వేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. జిల్లాలో 1,500 మెట్రిక్ టన్నులకు పైగానే దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం జరిగే ఉన్నతాధికారుల సమావేశంలో రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సన్న బియ్యం

ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం పురస్కరించుకుని సన్నబియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఉగాది రోజు సూర్యాపేట జిల్లా మట్టపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు సన్నబియ్యం బస్తాలను తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలో 558 రేషన్ దుకాణాలు ఉండగా, ఇప్పటి వరకు 159 రేషన్ దుకాణాలకు 1,500 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం నిల్వలను చేర్చారు. మిగతా దుకాణాలకు చేర్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డుదారులకు కూడా సన్నబియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

లొంక హనుమంతుడు మహిమాన్వితుడు


లొంక క్షేత్రంలో పూజలు చేస్తున్న మహేశ్‌రెడ్డి

పరిగి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లొంక క్షేత్రంలోని హనుమంతుడు మహిమాన్వితుడని పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాళ్లాపూర్ శివారులోని లొంకక్షేత్రంలో ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్, సంతోష్‌లు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

పెద్దేముల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): చైతన్యనగర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం నుంచి మంజూరైన రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఏఎంసీ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి ప్రారంభించారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మూడుచింతలపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజాపాలన సాధ్యమవుతోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మూడుచింతలపల్లి మండలాన్ని ఇతర జిల్లాలో కలపకుండా నూతన మున్సిపాలిటీగా ప్రకటించినందుకు మంగళవారం మూడుచింతలపల్లిలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాధం ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింహులుయాదవ్, మాజీ వైస్‌చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వెంకటేశ్ పాల్గొన్నారు.

శామీర్‌పేట: మండలంలోని అలియాబాద్ గ్రామాన్ని ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీగా చేసినందుగానూ మంగళవారం అలియాబాద్‌లో మండల కాంగ్రెస్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తుంకి బిక్షపతి, యాదగిరి, మల్లేశ్, రాము, నాగమల్లారెడ్డి, అశోక్, ప్రకాశ్‌గౌడ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

బరితెగిస్తున్న మట్టి మాఫియా!

(ఐదో పేజీ తరువాయి)

ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారుల అండదండలతో మట్టి మాఫియా సాగుతున్నట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో సాగుతున్న మట్టి దందాపై కథనం.

స్థానికులపై దౌర్జన్యానికి తెగబడుతూ..

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి, కీసర, అంకిరెడ్డిపల్లి గ్రామాల సరిహద్దు ప్రాంతం, కీసరగుట్ట కమాన్‌కు సమీపంలో కొంత మంది రైతులకు సీలింగ్ భూములు ఉన్నాయి. భూములు అన్ని గుట్టలు, రాళ్లు ఉండటంతో అక్కడ సాగు చేయడంలేదు. దీంతో మట్టి వ్యాపారులతో కలిసి మట్టిని అమ్ముకుంటున్నారు. ఇందేంటని ప్రశ్నిస్తున్న గ్రామస్తులపై దౌర్జన్యానికి పాల్పడుతూ దాడులకు తెగబడుతున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీలను పట్టుకున్నారు. వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించగా, ఆ ఉద్యోగిని బూతులు తిడుతూ, 'నన్నేం చేయలేరు, నా వెనకాల పెద్ద మనషులు ఉన్నారు. జాగ్రత్త అంటూ' వార్నింగ్‌లు ఇస్తూ విధులకు ఆటంకం కలిగించారు. విషయం రెవెన్యూ ఉన్నతాధికారులకు తెలియజేసినా, రక్షణ కల్పించాలని కీసర పోలీసులకు సమాచారం ఇచ్చినా వారికి తగినంత సహకారం లభించలేదు. దీంతో పట్టుకున్న లారీలను వేరే డ్రైవర్లద్వారా పోలీస్ స్టేషన్ తరలించేందుకు విశ్వప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇదే అదునుగా భావించిన మట్టి వ్యాపారులు లారీలను తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మట్టిదందా చేసే వ్యక్తి లారీలపై ఇదివరకే కేసు నమోదయ్యాయి. కళ్లముందు సహజ వనరులను గద్దలాగా ఎత్తుకుపోతున్నా.. రెవెన్యూ, పోలీస్ శాఖలోని ఉన్నతాధికారుల సహకారంతో మట్టి మాఫియాను నడిపిస్తున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

అకాల వర్షం.. తీరని నష్టం


దెబ్బతిన్న మొక్కజొన్న పంటను చూయిస్తున్న రైతు

కొడంగల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్‌లో రైతు రాజశేఖర్‌కు చెందిన రెండెకరాల మొక్కజొన్న అకాల వర్షానికి నష్టం వాటిల్లిందని వాపోయాడు. సోమవారం కురిసిన ఈదురుగాలులు, వడగండ్ల వర్షానికి పంట పూర్తిగా నేలకొరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పంట సాగు కోసం రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపాడు. అధికారులు పరిశీలించి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని రైతు రాజశేఖర్ కోరాడు.

మామిడి తోటల పరిశీలన

దుద్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షంతో దుద్యాల మండలంలో మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. ఉద్యానవన శాఖ అధికారి సురేంద్రనాథ్, ఏఈవోలు భావన, రేణుక మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. దుద్యాల, హస్నాబాద్ గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేలరాలడంతో నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. దాదాపు 60 ఎకరాల్లో మామిడి తోట్లో కాయలు రాలడం గుర్తించినట్లు తెలిపారు.

విద్యా కమిషన్ సలహాదారుడికి సన్మానం


వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న మధులత శ్రీనివాస్‌చారి, వెంకట్

తాండూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారుడు ఆర్.వెంకట్‌రెడ్డిని సోమవారం పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, కవియిత్రి మొల్ల కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీఎం వెంకట్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్.జనార్దన్, ఉపాధ్యాయులు నారాయణలు సన్మానించారు. తాండూరులో క్వాలిటీ ఎడ్యుకేషన్ విత్ టీచర్స్ ఇంటరాక్టివ్ సమావేశానికి వచ్చిన సందర్భంగా ఆయనను సన్మానించారు.

చిన్నారికి చేయూత

తాండూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అరుదైన కాలేయవ్యాధితో బాధపడుతున్న చిన్నారి వశిష్టకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ దంపతులు శస్త్రచికిత్స నిమిత్తం రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

సంక్షిప్తంగా..

ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అవగాహన

శామీర్‌పేట: సోషల్ కార్యక్రమాలపై మంగళవారం లాల్‌గడి మలక్‌పేట పంచాయతీ కార్యాలయం వద్ద హైదరాబాద్‌లోని ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, ప్రినిపాల్ మాధవిలతలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

కొడంగల్: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, ఆనంద్ రెడ్డి, శంకర్‌నాయక్, శంకర్‌నాయక్, వెంకటయ్యగౌడ్, సత్యానారాయణరెడ్డి, చంద్రప్ప, ఎండీ.ఆరీఫ్‌లు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్‌పేట: శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం తరపున శామీర్‌పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

కోట్‌పల్లి: ఐకేపీ ఆధ్వర్యంలో బుగ్గపురం రైతు వేదికలో ఎస్ఐ గఫర్ మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఏపీయం శివయ్య పాల్గొన్నారు.

పంచాయతీ దుకాణాల అద్దెకు వేలం

ధారూరు: ధారూరు పంచాయతీ ఆధీనంలో ఉన్న ఎనిమిది దుకాణాలకు 2025-2026 సంవత్సరానికి అద్దె కోసం కార్యదర్శి అంజానాయక్ నేతృత్వంలో మంగళవారం ధారూరు పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఎండీ మహబూబ్‌ఖాన్, ఇబ్రహీం, దావూద్, ఇబ్రహీం , మహబూబ్‌ఖాన్, మహ్మద్ హుస్సేన్, ఎండీ అబ్దుల్ నబీ, పేరోజ్ ఖురేషి వేలం దక్కించుకున్నారు.

రూ.31.06 లక్షలకు తైబజార్ వేలం

కీసర రూరల్: దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో తైబజర్ వసూలు హక్కులను మంగళపురి కిరణ్ దక్కించుకున్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మంగళవారం వేలం నిరహించారు. మంగలపురి కిరణ్, పి.బస్వారెడ్డి, ఎన్.కృష్ణారావులు పోటీపడ్డారు. రూ.31.06లక్షలకు కిరణ్ దక్కించుకున్నారు.

టెంకాయల వేలం @ రూ.1.61లక్షలు

తాండూరు: ప్రసిద్ధి చెందిన తాండూరు భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ఈవో శేఖర్‌గౌడ్, ఆయన రెనవేషన్ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం వేలం నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా అల్లేపూర్ గ్రామానికి చెందిన వ్యాపారి విష్ణుమూర్తి రూ.1.61లక్షలకు వేలం దక్కించుకున్నారు.

జవహర్ నవోదయకు 29 మంది ఎంపిక

కీసర రూరల్: జవహర్ నవోదయ విద్యాలయ(జేఎన్‌వీ) ప్రవేశ పరీక్షలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని క్రాంతి కీన్ విద్యాలయకు చెందిన 29 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్స్‌పల్ కళ్యాణి అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కులకచర్ల: మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. కులకచర్లలో మంగళవారం సయోధ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కృతికల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఏపీఎం శోభ, మాజీ ఎంపీటీసీలు ఆనంద్, విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం


మనోజ్ (ఫైల్) నరేశ్ (ఫైల్)

మోమిన్‌పేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మోమిన్‌పేట్ మండలంలో జరిగింది. సీఐ వెంకట్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బంటారం మండలంలోని రొంపల్లికి చెందిన బైకాని నరేశ్(21), మంగలి మనోజ్‌కుమార్ (19) స్నేహితులు. సోమవారం గ్రామం నుంచి బైక్‌పై ఇద్దరు మోమిన్‌పేట్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో మొరంగపల్లి గ్రామ శివారులో కార్తికేయ కంపెనీ దగ్గర సోమవారం రాత్రి ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ వెంకట్ పోలీసు సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాలకు మర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై మనోజ్ తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు. ప్రమాదంలో స్నేహితులు ఇద్దరూ మృతి చెందడంతో రొంపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బాలిక హత్య కేసులో యువకుడి రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): బాలికను బీరుసీసాతో కొట్టి చంపిన నిందితున్ని పోచారం ఐటీ కారిడార్ పోలీసులు మంగళవారం రిమాండ్‌కు తరలించారు. సీఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 22న పోచారం మున్సిపాలిటీ లేబర్ క్యాంప్‌లో జగేశ్వర్ కూతురు రియాకుమారి(6) ఆడుకుంటుండగా అదే క్యాంప్‌లో పనిచేసే పశ్చిమ బెంగాల్‌కు చెందిన హప్ను హెమ్‌బ్రూమ్(35) బీరుసీసాతో బాలిక తలపై కొట్టాడు. దీంతో త్రీవంగా గాయపడిన చిన్నారిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. అనంతరం హెమ్‌బ్రూమ్ జాతీయ రహదారిపై వీరంగం సృష్టించగా స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులు అప్పగించారు. గాయాలైన హెమ్‌బ్రూమ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందించి అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఘట్‌కేసర్ కమ్యునిటీ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

కీసర రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీ చీర్యాలకు చెందిన రామిడి కృష్ణారెడ్డికి ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్నకుమారుడు రామిడి కళ్యాణ్‌రెడ్డి(29) బీటెక్ వరకు చదివాడు. కొన్ని రోజులు వివిధ సంస్థల్లో ఉద్యోగం చేసాడు. ఈ మధ్యే ఈసీఐఎల్ సమీపంలో కన్సల్టెన్సీ సంస్థను స్థాపించాడు. కాగా మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్న తల్లితండ్రులు ఫ్యాన్‌కు వేలాడుతున్న తమ కొడుకును చూసి బోరున విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. 'నా చావుకు ఎవరు బాధ్యులు కాదు.. జీవితంపై విరక్తి చెంది ఈ చర్యకు పాల్పడుతున్నా' అని రాసి ఉన్న సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వీధికుక్కల దాడిలో బాలుడికి గాయాలు

కోట్‌పల్లి, మార్చి25 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన ఘటన ఆదివారం సాయంత్రం కోట్‌పల్లి మండలంలోని బార్వాద్ గ్రామంలో చోటుచేసుకుంది. మర్దన్‌పల్లి సత్యానారాయణ కుమారుడు ప్రణయ్ (18నెలలు) ఉన్నాడు. ఆరుబయట ఆడుకుంటుండగా వీధికుక్క దాడి చేసింది. అక్కడే ఉన్న గ్రామస్తుడు వెంబడించి దాడి నుండి వదిలించాడు. చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యం అందజేశారు. ఇప్పటికే గ్రామంలో కుక్కల దాడిన చాలామంది గాయపడ్డారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.


పరారీలో ఉన్న ఇద్దరు నేరగాళ్ల అరెస్టు

హైదరాబాద్ సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వివిధ నేరాలకు పాల్పడి పోలీసులకు చిక్కకుండా గత కొన్నేళ్లుగా పరారీలో ఉన్న ఇద్దరు నేరగాళ్లను సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్‌కు చెందిన తురుము సాయినంద కిషోర్ అలియాస్ సత్య అలియాస్ కిషోర్ అలియాస్ శేషాద్రి అనేక పేర్లతో చెలామని అవుతూ.. స్థానికులను భయభ్రాంతులకు గురిచేయడం, చోరీలు, మోసాలకు, వంటి నేరాలకు పాల్పడేవాడు. ఇలా ట్రై కమిషనరేట్స్‌తో పాటు.. ఇతర జిల్లాలోనూ 35 కేసులు ఉన్నాయి. గత 19 ఏళ్ల నుంచి 5 నాన్‌బెయిలబుల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. నిందితుడిపై నిఘా పెట్టిన సౌత్ ఈస్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆజంపురాకు చెందిన మరో నేరస్తుడు అబ్దుల్ రహీం అలియాస్ ఫిరోజ్ రాపిడో రైడర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడిపై ఇప్పటి వరకు పది కేసులు నమోదై ఉన్నాయి. 4 నాన్‌బెయిలబుల్ కేసుల్లో పరారీలో ఉన్నాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన సౌత్‌ఈస్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితున్ని మంగళవారం పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ఇసుక డంపుల సీజ్

బొంరాస్‌పేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు. మండలంలోని దుప్‌చర్ల సమీపంలోని పొలాల్లో 19 ట్రాక్టర్ల ఇసుక డంపులను మంగళవారం సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను ఈనెల 27వ తేదీన దుప్‌చర్లలో ఉదయం 11గంటలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వీఆర్వోల అవగాహన సదస్సు


బీవీ.రమణ

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏకేఆర్ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 26, 27 తేదీల్లో తెలంగాణ ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న 10954 జీపీవో పోస్టులకు ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఏకేఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బీవీ.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌కు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు శైలేందర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9441022571, 8523888880 నెంబర్లకు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

బీఎల్‌వోలను నియమించుకోవాలి

కొడంగల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పార్టీల వారీగా రాజకీయ నాయకులు బూత్ స్థాయిలో బీఎల్‌వోలను నియమించుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ కోరారు. కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ విజయ్‌కుమార్ వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశమయ్యారు.